ఆన్‌లైన్‌లో శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : తిరుమల శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్ల కోటాను టీటీడీ బుధవారం ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఈ–సేవా టికెట్ల ఎలక్ట్రానిక్స్ లక్కీ డిప్ కోసం ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ టికెట్లు పొందిన భక్తులు 22న మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి గోవిందరాజ స్వామివారి ఆలయంలో బుధవారం సాయంత్రం పౌర్ణమి గరుడ సేవను కనులపండువగా నిర్వహించారు.

పంచాయతీల విలీనంపై హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): శంషాబాద్ మండలంలో 51 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పూర్తి వివరాలతో నాలుగు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని పురపాలకశాఖ, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శులు, న్యాయశాఖ కార్యదర్శి, పురపాలక శాఖ డైరెక్టర్, రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్లకు నోటీసులను జారీచేసింది.

వీధికుక్కల దాడుల నియంత్రణకు చర్యలు

వీధికుక్కల నియంత్రణ, వాటి సంరక్షణకు జంతు జనన నియంత్రణ నిబంధనలు 2023 ప్రకారం అన్ని చర్యలు చేపట్టినట్టు పేర్కొంటూ హైకోర్టుకు బుధవారం జీహెచ్‌ఎంసీ నివేదికను సమర్పించింది. దాడుల నియంత్రణ చర్యలు చేపట్టినట్టు చెప్పింది. వీధి కుక్కలకు పెర్గిలైజేషన్ చేస్తున్నట్టు చెప్పింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) 23 నిబంధనల అమలులో భాగంగా తీసుకుంటున్న చర్యల గురించి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి హైకోర్టుకు నివేదిక సమర్పించారు. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు చేపట్టడంలేదని, తగిన ఆహారం లేక మనుషులపై దాడి చేస్తున్నాయంటూ వనస్థలిపురానికి చెందిన ఎం విక్రమాదిత్య ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. నిరుడు ఫిబ్రవరి 19న హైదరాబాద్ బాగ్ అంబర్‌పేట్ పాఠశాల విద్యార్థిపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకున్నది.

5.27 కోట్ల మోసం.. బెంగాల్‌లో నిందితుడి అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని రూ.5.27 కోట్ల మేరకు మోసం చేసిన కేసులో సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది నిందితుడిని అరెస్టు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ మెడినిపూర్ జిల్లా కొంటై నగరానికి చెందిన సైదుల్ ఇస్లాంఖాన్ జూలైలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని ఫేక్‌బుక్‌లో స్టాక్ రికమెండేషన్ల ద్వారా అధిక లాభాలు పొందవచ్చని చెప్పి రూ.5.27కోట్ల మేర మోసం చేశాడని పోలీసులు తెలిపారు.

పత్తి క్వింటా @ రూ.7,810

కాశీబుగ్గ, సెప్టెంబర్ 18: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం పత్తి క్వింటాకు రూ.7810 పలికింది. ఈ సీజన్‌లో అత్యధికంగా మంగళవారం రూ.7860 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో తెలంగాణ పత్తికి డిమాండ్ ఉండటంతో మద్దతు ధరను మించి ధరలు పలుకుతున్నట్టు వ్యాపార వర్గాలు తెలిపాయి. కాగా.. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు బుధవారం కొత్తపత్తి వచ్చింది. దీంతో వ్యాపారులు ప్రత్యేక పూజలు చేసి తూకం వేశారు. ఈ సందర్భంగా మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల కొబ్బరికాయ కొట్టి కాంటాను ప్రారంభించారు.

సీఎంఆర్‌ఎఫ్‌కు విరాళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): వరద బాధితులకు సహాయం అందించేందుకు దాతలు ముందుకొస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిసిన పలువురు సీఎంఆర్‌ఎఫ్‌కు చెక్కులను అందజేశారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు శరణి, ఈడీ పునీత్ రూ.2.5కోట్లు, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వైఎస్ చక్రవర్తి రూ.కోటి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్‌పర్సన్ వై శోభ రూ.50 లక్షలు, మోల్డ్‌టెక్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్ రూ.25 లక్షలు, టెక్నో పెయింట్స్ సంస్థ డైరెక్టర్లు ఆకునూరి శ్రీనివాస్‌రెడ్డి, సీవీఎల్‌ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ రూ.20 లక్షలు, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవానీ, సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి రూ.5 లక్షలు, కుమారి ఆంటి రూ.50వేలు చెక్కు ఇచ్చారు.

పండుగల సీజన్‌కు 48 ప్రత్యేక రైళ్లు

అక్టోబర్ 21 నుంచి నడుపనున్నట్టు ప్రకటించిన ఎస్‌సీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): దసరా, దీపావళి, ఛత్ పండుగల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో 48ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు అధికారులు బుధవారం తెలిపారు. అక్టోబర్ 21 నుంచి నవంబర్ 13వరకు ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాందేడ్–పన్వేల్ మధ్య 24, కొచువెల్లి–నిజాముద్దీన్ మధ్య 16, పుణె–కరీంనగర్ మధ్య 8 సర్వీసులను ఏర్పాటు చేశారు. అలాగే గోరఖ్‌పూర్–మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య రెండు ప్రత్యేక సర్వీసులు పొడిగించినట్టు అధికారులు ప్రకటించారు. ఈ నెల 21, 22 తేదీల్లో సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు.

కొలనుపాకలో పూర్వయుగంనాటి ఆనవాళ్లు

6 వేల యేండ్ల నాటి పురామానవుల ఆవాసాలు

గుర్తించిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో చరిత్ర పూర్వయుగం ఆనవాళ్లను, శాతవాహన కాలంనాటి పురావస్తువులను గుర్తించారు. కొలనుపాకలోని పీతాంబరం వాగు ఒడ్డున 'గుడిగడ్డ'గా పిలిచే మిట్టపల్లి భాస్కర్ వ్యవసాయ భూమిలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు జరిపిన పరిశోధనల్లో తాజాగా ఇవి బయటపడ్డాయి. పురావస్తువుల్లో కొత్త రాతియుగం 6 వేల ఏండ్లనాటి వడిసెల రాయి, పెద్ద రాతియుగం (4వేల ఏండ్లు) నాటి నలుపు, ఎరుపు (బ్లాక్ అండ్ రెడ్‌వేర్), తొలి చారిత్రక యుగాల నాటి (2 వేల ఏండ్లు) నలుపు (బ్లాక్ అండ్ వేర్), ఎరుపు (రెడ్ వేర్) కుండల పెంకులు, శాతవాహన కాలానికి చెందిన విరిగిన టెర్రకోట బొమ్మ, పూసలు, నగదుగా చలామణి అయిన (విష్ణుకుండినుల కాలపు) గవ్వ (కౌరి), నూరుడు రాళ్లు, దంపుడు రాళ్లు, సాన రాళ్లు, విసురాయి పైభాగం, కుప్పలుగా కుండ పెంకులు లభించాయి. పొరుగు గ్రామమైన లక్ష్మక్కపల్లెలో కూడా పెద్ద రాతియుగం సమాధులను చరిత్ర బృందం గుర్తించింది. పోచన్నపేట దారిలో పెద్ద రాతియుగం సమాధులు ఉన్నట్టు సమాచారం ఉన్నదని బృందం సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, కుండె గణేశ్, ముడావత్ రవీందర్, మిట్టపల్లి భాస్కర్, మేఘరాజు, మంజుల, హర్షిత్, రిషిత తెలిపారు.

3 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి 9 వరకు నిర్వహించనున్నట్టు డైరెక్టర్ పీవీ శ్రీహరి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు ఆయా షెడ్యూల్‌లోనే పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరీక్షలను అక్టోబర్ 16 నుంచి 23 వరకు నిర్వహిస్తామని వెల్లడించారు.

'బ్లూంబర్గ్'లో వోక్సెన్‌కు ఆరో ర్యాంకు

హైదరాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): బ్లూంబర్గ్ బెస్ట్ బిజినెస్ స్కూల్–24 ర్యాంకింగ్స్‌లో వోక్సెన్ యూనివర్సిటీ సత్తాచాటింది. ఆసియా పసిఫిక్ దేశాల్లో ఆరోస్థానాన్ని, మన దేశంలో మూడో ర్యాంకును సొంతం చేసుకుంది. ఐఐఎం బెంగళూరు, ఐఎస్‌బీ హైదరాబాద్ వరుసగా మన దేశంలో టాప్–2లో నిలిచాయి.

15 వరకు ఇన్‌స్పైర్ గడువు

హైదరాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): ఇన్‌స్పైర్ మానక్–2024 దరఖాస్తుల గడువును అక్టోబర్ 15 వరకు పొడగించినట్టు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేశ్ తెలిపారు. 12,954 స్కూళ్ల నుంచి 64,770 దరఖాస్తులను లక్ష్యంగా పెట్టుకోగా 25,108 మాత్రమే వచ్చాయి. దరఖాస్తులు తక్కువగా రావడంతో గడువును అక్టోబర్ 15 వరకు పొడగించారు.

ఐఎస్‌బీలో యంగ్ లీడర్స్ ప్రోగ్రాం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తాజాగా పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ ఫర్ యంగ్ లీడర్స్ (పీజీపీవైఎల్) పేరుతో సరికొత్త కోర్సును ప్రారంభించింది. 20 నెలల కాల వ్యవధి గల ఈ కోర్సును పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిస్తారు. జీమ్యాట్, జీఆర్ఈ, క్యాట్ స్కోర్ ఆధారంగా ఈ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు. ఇంటర్వ్యూ కూడా ఉంటుంది. 2025 జూన్ తర్వాత ఈ కోర్సును నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ కోర్సు ఫీజు రూ. 21లక్షలుగా ఉంది. హాస్టల్ వసతికి రూ 3.95లక్షలు ఫీజుగా తీసుకుంటారు. 40 – 50 మందికి మెరిట్ స్కాలర్‌షిప్స్‌ను అందజేస్తారు.

రేపటి నుంచి సివిల్స్ మెయిన్ పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లోని ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ మెయిన్ పరీక్షలు ఈ నెల 20 నుంచి 29 వరకు జరుగనున్నాయి. ఉ. 9 గంటల నుంచి మ.12 గంటల వరకు, మ. 2 : 30 గంటల నుంచి సా. 5 : 30 గంటల వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తారు. ఈ నెల 20, 21, 22, 28, 29 తేదీల్లో దేశవ్యాప్తంగా 24 పట్టణాల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో ఈ పరీక్షల కోసం 6 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, 708 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షకు 30 నిమిషాల ముందే అభ్యర్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

కొత్త మద్యం పాలసీకి ఆమోదం

బీసీలకు 33 శాతం రిజర్వేషన్లపై తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. కొత్త మద్యం పాలసీకి, ప్రైవేట్ మద్యం దుకాణాలకు, రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రుల అభిప్రాయం తీసుకున్నారు. ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకం వైపు మెజార్టీ మంత్రులు మెగ్గుచూపినట్టు సమాచారం. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసింది. పలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించింది.





నేడే చూడండి
HILARIOUS RIOT
U/A
MYTHRI MOVIE MAKERS
RITESH RANA'S SEQUEL
PRODUCED BY CHIRANJEEVI (CHERRY), HEMALATHA PEDAMALLU
A KAMALA BHARAVA MUSICAL
మిత్ర మండలి
MYTHRI THEATRES
కిమల్ 70 ఎంఎం ఏ/సి - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 35 - ఆర్‌టిసిక్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.015,6.15,9.15
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.40,6.30,9.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రలమాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రె